

లాస్యనందితకు సూచనలు చేస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ



సీతారాంపురంలోని పూలు అమ్ముతున్న మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్



మారేడ్‌పల్లి పార్కులో ప్రచారం నిర్వహిస్తున్న టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి ఆలయ చైర్మన్ సంతోష్‌యాదవ్,నాయకులు

# బీఆర్ఎస్ విజయం ఖాయం

**● ఆరోవార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత ఇంటింటికీ ప్రచారం ● స్థానికుల నుంచి విశేష స్పందన**



సీతారంపురంలో ఇంటింటి ప్రచారంలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత





సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, చిత్రంలో హోంమంత్రి మహమూద్ అలీ

కంటోన్మెంట్, నవంబర్ 18: అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని ఆరో వార్డులో రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్‌తో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత మహాత్మా నగర్, భవానీ నగర్ కాలనీ, సీతారాంపురం, సంతోష్ పురి కాలనీ, సాయిబాబా కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనమంతా లాస్యనందితకు ఘనస్వాగతం పలికారు. పూలవర్షం కురిపించి, ఘనంగా సత్కరించారు. స్వీట్లు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అడుగడుగునా బీజేపీ అడ్డం పడుతేందని మండిపడ్డారు. కంటోన్మెంట్ ప్రజల నీటిబకాయిలను రద్దు చేసిన ఘనత కేసీఆర్ సర్కారుదేనన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధి ఆగిపోకూడదంటే గులాబీజెండానే గెలవాలన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాబట్టి కంటోన్మెంట్‌లోనూ గులాబీపార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని లాస్యనందిత కోరారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేసిన దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు అండగా ఉంటామని ప్రజలు భరోసా ఇచ్చారు. ప్రచారంలో దీనానాథ్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, నరేశ్, క్రిష్ణ, బాబు, జయరామ్ ప్రజలు పాల్గొన్నారు.



వృద్ధుడికి మ్యానిఫెస్టోను అందజేసి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత



మహాత్మానగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత



బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితను స్వాగతిస్తున్న బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్ సతీమణి విద్యావతి పాండుయాదవ్



సాయిబాబా కాలనీకి వచ్చిన కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితను సత్కరిస్తున్న కాలనీవాసులు



ఆరో వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా పాదయాత్రగా బయలుదేరుతున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత





వైద్యుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్ శ్రీనివాస్



పెన్షన్‌లైన్‌లో మాట్లాడుతున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి



ఎన్నికల ప్రచారానికి భారీగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



కారు గుర్తుకే ఓటు వేయాలని సీతారాంపురంలోని వృద్ధురాలిని కోరుతున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత